

# కాటికి కాలు చాపిన కనికరించ రాయే....!

**● వృద్ధులకు న్యాయం ఎక్కడ..? ● కన్నీటి గాథ... న్యాయం కోసం 56 ఏళ్ల పోరాటం ● పైసా పైసా కూడబెట్టి కొన్న 30 ఎకరాలు... నేడు కబ్జాదారుల చెరలో ● 87 ఏళ్ల వృద్ధుడి ఆవేదన ● నా భూమి వైపు చూస్తే చంపేస్తామంటున్నారు**





Rc.No. A3/ 4222/2001

Revenue Divisional Office
Khammam,dt.31.12.2002

CERTIFICATE

Certified that the proper stamp duty of Rs. 898-00 ( Rupees eight hundred ninety eight only ) and penality of Rs. 8975-00 ( Rupees eight thousand nine hundred and seventy five only) total Rs. 9873-00 ( nine thousand eight hundred and seventy three only ) has been levied in respect of document dt. 1.6.70 vide this Office proceedings No. A3/4222/2001 dt. 12.4.2002 and remitted vide S.T.O. Khammam challan No. 4875 and 4876 dt. 30.12.2002 respectively by Sri Vennam Basavaiah . R/o. Pallipadu (v) Khammam district.

Revenue Divisional Officer
Khammam

Certified Xerox copy
Senior Civil Judge's Court
SATHUPALLY.



**కల్లూరు, జూన్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఒక మనిషి జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తి చివరికి అతని కళ్లముందే పరాయివారి చేతుల్లోకి వెళ్లిపోతుంటే... ఆ బాధను మాటల్లో చెప్పడం కష్టం. న్యాయం కోసం దశాబ్దాలుగా ప్రభుత్వ కార్యాలయాల మెట్లు ఎక్కి దిగినా ఫలితం లేకపోతే... వృద్ధాప్యంలో ఆధారం కావాల్సిన భూమి ఆందోళనకు కారణమైతే... ఆ జీవితం ఎంత దుర్భరంగా ఉంటుందో వెన్నం బసవయ్య దంపతుల పరిస్థితి చూస్తే అర్థమవుతుంది.87 ఏళ్ల వయస్సులో జీవిత చరమాంకానికి చేరుకున్న బసవయ్య ఇప్పుడు తన భూమి కోసం, తన హక్కు కోసం, తన గౌరవం కోసం 87 ఏండ్ల వయసుతో పోరాడుతూ కాటికి కాలు చాపిన కనికరించరాయే ఈ కర్శకులు. కానీ ఈ పోరాటానికి ముగింపు కనిపించడం లేదని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న వృద్ధ దంపతుల దీన గాథ. **రచయిత కలలకు అండగా కొన్న భూమి** 1970 సంవత్సరంలో లక్ష్మీపురం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 52/2/ఏ లో 30 ఎకరాల వ్యవసాయ భూమిని బసవయ్య నానింకాల వీరభద్రమ్మ భర్త నానింకాల వీరరాజ సోమశేఖరయ్య పట్టాదారులైన భూమిని కొనుగోలు చేశారు. అప్పట్లో రచయితగా, కవిగా ఉన్న ఆయన పుస్తకాలు ప్రచురించేందుకు స్థిరమైన ఆదాయం అవసరమని భావించి ఈ భూమిని సొంతం చేసుకున్నారు. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయంతో పుస్తకాలు ప్రచురించాలి అనుకున్నా. అందుకే కష్టపడి డబ్బులు కూడబెట్టి భూమి కొన్నా అని బసవయ్య చెప్పే మాటల్లో నేటికీ ఆ కలల జాడ కనిపిస్తుంది. **ఫెన్సింగ్ వేయాలంటే బెదిరింపులు** భూమిని రక్షించుకునేందుకు రెండు లారీల ఫెన్సింగ్ రాళ్లు తెప్పించారు. కానీ అవి కబ్జాదారుల ఆగ్రహానికి గురయ్యాయి. రాళ్లను ధ్వంసం చేసి తీసుకెళ్లారని, భూమిని చదును చేసేందుకు డోజర్ తీసుకెళ్తే తగులబెడతామని బెదిరించారని వృద్ధుడు వాపోతున్నారు.పంటల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన పాకను సైతం కాల్చివేశారని ఆయన ఆరోపిస్తున్నారు. భూమి దగ్గరకు వెళ్లడానికే భయపడే పరిస్థితి ఏర్పడిందని కన్నీటి స్వరంతో చెబుతున్నారు. **పది ఎకరాలు ప్రాజెక్టుకు... నష్టపరిహారం మాత్రం శూన్యం** 1996 ప్రాంతంలో పంగిడి చెరువు ప్రాజెక్టు నిర్మాణంతో తమ భూమిలో సుమారు పది ఎకరాలు నీటిలో కలిసిపోయాయని బసవయ్య తెలిపారు. అయితే ఆ భూమికి సంబంధించిన నష్టపరిహారం కోసం మూడు దశాబ్దాలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు భూమి కోల్పోవడం... మరోవైపు నష్టపరిహారం అందకపోవడం... ఇప్పుడు మిగిలిన భూమిపైనా కబ్జాదారుల కన్ను పడటం ఆయనను తీవ్రంగా కలచివేస్తోంది. **కలవని అధికారి లేదు** ఈ వయసులో నేను తిరగని కార్యాలయం లేదు. కలవని అధికారి లేదు. నాయకులను, ప్రజాప్రతినిధులను కలిశాను. నా గోడు వినేవాళ్లు ఉన్నారు కానీ పరిష్కారం చూపేవాళ్లు లేరు అని బసవయ్య చెప్పిన మాటలు వ్యవస్థ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. **మానవత్వం మరిచిపోయామా...?** భూమి వివాదాలు కొత్తవి కావు. కానీ 87 ఏళ్ల వృద్ధుడు తన హక్కు కోసం అర్ధ శతాబ్దానికి పైగా పోరాడుతూ కూడా న్యాయం పొందలేకపోవడం సమాజం, పరిపాలన రెండింటికీ ఆలోచన కలిగించే అంశం.కాటికి కాలు చాపిన వయస్సులో మనశ్శాంతిగా జీవించాల్సిన వ్యక్తి, తన సొంత భూమిని కాపాడుకోవడానికి అధికారుల చుట్టూ తిరగాల్సి రావడం విచారకరం. భూమి వైపు చూస్తే చంపేస్తామని బెదిరింపులు ఎదుర్కొంటున్నానని ఒక వృద్ధుడు చెబుతుంటే అది కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా చట్టవ్యవస్థకు సవాలుగా పరిగణించాల్సిన అవసరం ఉంది. **స్పందించాల్సిన సమయం ఇదే** వెన్నం బసవయ్య దంపతుల ఆరోపణలపై రెవెన్యూ, పోలీసు శాఖలు సమగ్ర విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను వెలికితీయాలి. భూమి హక్కులకు సంబంధించిన అన్ని పత్రాలను పరిశీలించి న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలి. దశాబ్దాలుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న ఈ వృద్ధ దంపతులకు ప్రభుత్వం అండగా నిలిచి, వారి కన్నీటి గాథకు ముగింపు పలకాలని స్థానికులు కోరుతున్నారు.న్యాయం ఆలస్యమైతే అది అన్యాయమే అనే మాటను గుర్తు చేస్తూ... వెన్నం బసవయ్య దంపతుల కథనం అధికార యంత్రాంగం ముందున్న మరో పరీక్షగా నిలిచింది.

---

# ఈనెల 14న ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్ఎ-2లకు ట్రైనింగ్ వర్క్ షాప్ సక్సెస్ చేయాలి




**ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు**

**సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**

**37, 32, 33, 34, 5వ డివిజన్లలో ఎస్ఐఆర్ పై ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**







**కరీంనగర్ టౌన్ జూన్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల జూన్ 14ఆదివారం రోజున సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నగరంలోని గోదాంగడ్డ ఎస్.బి.ఎస్ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, ట్రైనింగ్ వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం నగరంలోని 37, 32, 33, 34, 05వ డివిజన్ల పరిధిలో శాసాహాబ్ మొహాల్ల, రజ్వీచమన్ సిటిజన్ కాలనీ, సలఫీ నగర్, హుస్సేనీపుర, ఆల్ మంజూర్ ఫంక్షన్ హాల్ రోడ్ ప్రాంతంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై, ర్యాలీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. సూర్యుడు భగ, భగ నిప్పులు కురిపించే విధంగా, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ కూడా దాన్ని లెక్కచేయకుండా ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 1500మంది ప్రతినిధులతో, 390మంది బూత్ లెవల్ ఏజెంట్లతో భారీ స్థాయిలో సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో, ట్రైనింగ్ వర్క్ షాప్ ను బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమారు నేటి నుండి రాబోయే జూన్ 24వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలను, ర్యాలీ ద్వారా, పాదయాత్రల ద్వారా నిర్వహిస్తామని వెల్లడించారు. దీంతోపాటు కరీంనగర్ దారుస్సలామ్ లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కుల, మతాలకతీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నగరంలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క పౌరుడిని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా విస్తృతంగా ఎంఐఎం పార్టీ ద్వారా తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి తీరుతామన్నారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించుకోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దుఅవ్వడంతో పాటు, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని, తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని, మాజీ కార్పొరేటర్ అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, అరిఫ్ అహ్మద్, వాజిద్ అలీఖాన్, ఖాజా మజారోద్దిన్, అన్నేమల్ల సురేష్, గాలి రాజు, తాజుద్దీన్, సాజిద్, వసీం, ఇంతియాజ్ మిర్జా, మేరాజ్, షబ్బీర్, మిర్జా పాషా, షాకిర్ నహ్దా, సాలాం చావూష్ ఆయా డివిజన్ల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

---

# రామచంద్రపూర్ కాలనీలో రూ.17 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం...



**కరీంనగర్ టౌన్ జూన్ 7(పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలోని 12వ డివిజన్ రామచంద్రపూర్ కాలనీలో రూ.17 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.రామచంద్రపూర్ కాలనీ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, స్థానికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

---

# హక్కులకోసం ప్రైవేట్ టీచర్స్ ఐక్యంగా ఉద్యమించాలి

**కనీస వేతన చట్టం ప్రకారం శ్రమకు తగ్గ జీతాలు ఇవ్వాలి**

**తప్పుడు కేసులతో టీపీటీఎఫ్ ఉద్యమాన్ని అణచలేరు**

**టీపీటీఎఫ్ ఖమ్మం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు కొరకొప్పు రామారావు**



**ఖమ్మం ప్రతినిధి, జూన్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రైవేట్ విద్యావ్యవస్థలో టీచర్స్ పై నిరంతర శ్రమ దోపిడి జరుగుతోందని, కనీస వేతన చట్టం ప్రకారం శ్రమకు తగ్గ జీతాలను ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం(టీపీటీఎఫ్) వ్యవస్థాపక ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అన్నారు.ఈ సందర్భంగా కొరకొప్పు రామారావు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల అభివృద్ధికి పాటుపడుతూ అనేక ఏండ్లుగా పనిచేసే పనిచేసే టీచర్స్ కు పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 5 సంవత్సరాలు ఒకే స్కూల్ లో పనిచేసే ప్రైవేట్ టీచర్స్ కు గ్రాడ్యుటి సౌకర్యం కల్పించాలని యాజమాన్యాలను కోరారు.కొన్ని యాజమాన్యాలు ప్రైవేట్ టీచర్స్ తో ఎక్కువ పని చేపించుకొని తక్కువ జీతాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం చట్టాన్ని ప్రైవేట్ టీచర్స్ కు వర్తింప చేయాలని విద్యాశాఖ అధికారులను కోరారు. ప్రభుత్వం ప్రకటించే ప్రతి సెలవు దినాన్ని ప్రైవేటు టీచర్స్ కు వర్తింపచేయాలని, నిబంధనలకు విరుద్ధంగా సెలవు దినాల్లో స్కూల్స్ నడిపే యాజమాన్యాలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విపరీతమైన ఎండలు ఉన్న 'మే' నెల వేసవి సెలవుల్లో టీచర్స్ చేత క్యాంపెయిన్ చేయించారని, క్యాంపెయిన్ లో చాలా మంది ఉపాధ్యాయులు అనారోగ్యం పాలయ్యారని అన్నారు. క్యాంపెయిన్ లో పాల్గొన్న టీచర్స్ కు ఆదనపు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం టీచర్స్ కు 10 నుండి 20% జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. నిరంతర శ్రమతో పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్నందున జీవో నెంబర్ -1, 1994 ప్రకారం, యాజమాన్యాలకు వచ్చే 50% లాభాల్లో టీచర్స్ కు వాటా కేటాయించాలన్నారు. తమ జీవితాలను త్యాగం చేస్తూ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి పాటుపడుతున్న ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్ లకు ఆయా యాజమాన్యాలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అటువంటి యాజమాన్యాలకు ప్రజాస్వామ్యబద్ధంగా టీపీటీఎఫ్ అండగా ఉంటుందన్నారు.విధి నిర్వహణ, జీతభత్యాల విషయంలో ప్రైవేట్ టీచర్స్ కు ఎక్కడైనా అన్యాయం జరిగితే వారి తరుపున టీపీటీఎఫ్ అండగా ఉండి న్యాయపోరాటం చేస్తుందని అన్నారు. టీచర్స్ కు అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించాలన్నారు. హక్కుల సాధనకోసం సంఘ నాయకులుగా ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలను ప్రశ్నించినందుకు టీపీటీఎఫ్ మీద అసత్య ప్రచారం, సంఘ నాయకులు మీద తప్పుడు కేసులు(ట్రస్మా) పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే విధంగా న్యాయ పోరాటం చేశామని ధీమా వ్యక్తం చేశారు. టిపిటిఎఫ్ సంఘం ఎప్పటికీ యాజమాన్యాల (ట్రస్మా) తప్పుడు కేసుల వత్తిడికి భయపడధని హెచ్చరించారు. టీచర్స్ సంఘటితంగా ఉంటేనే సంపూర్ణ హక్కులను సాధించవచ్చని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

